తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
15 జూన్ 2026
పేజీలు : 08



# రైతుల అరిగోస

## బొంరాస్ పేట మండలంలో భారీ వర్షాలు

- వడ్లు తడిసిపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు
- గాలివాన బీభత్సానికి ఒరిగిన విద్యుత్ స్తంభాలు
- మిల్లులలో అన్లోడ్ కాకపోవడంతో లారీలు రాక రైతుల అరిగోస

**బొంరాస్ పేట, జూన్ 14 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒకవైపు గాలివాన బీభత్సం సృష్టించడంతో మండల పరిధిలోని లోతుకుంట తండాలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలలోనే తడిసి ముద్దయింది. మెట్లకుంట,బొంరాస్ పేట,కొత్తూరు, తుంకిమెట్ల, ఏర్పుమల్ల తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వడ్లు నానిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో అరిగోస పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యం తీసుకుపోవడానికి లారీలు సమయానికి రాకపోవడం,మిల్లుల కొరత,వడ్లు ఇతర జిల్లాలోని మిల్లులకు తరలిస్తే సమయానికి అన్లోడ్ కాకపోవడం,తరుగు పేరుతో రైతులను దగా చేయడంతో ఆరుకాలం కష్టపడి పండించిన అమ్మపోతే కష్టాలు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పలు గ్రామాలకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు భారీ వర్షాల కారణంగా నిలిచిపోయాయి. పలుచోట్ల రోడ్డు కోతకు గురైంది.అధికారులు,ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.వర్షాకాలం ప్రారంభం కావడం తో ఇప్పటికే రైతులు పంట పొలాలను చదును చేసుకుని విత్తనాలు వేసేందుకు సిద్ధం చేశారు.సబ్సిడీ విత్తనాలు రాక.. ప్రైవేటులో అధిక ధరలకు రైతులు కొనుగోలు చేసి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రైతులకు అందుబాటులో సబ్సిడీ విత్తనాలతో పాటు ఎరువులను సిద్ధం చేయాలని రైతులు కోరుతున్నారు.

# పార్టీ బలోపేతానికి బీఎల్ఏలు కృషి చేయాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్
- లాలాపేట్లో బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి , కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో లాలాపేట్లోని నఫీస్ ఫంక్షన్ హాల్లో ఆదివారం బీఎల్ఏలకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఎంపి రఘురాం రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్, తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, టీపీసీసీ ఉపాధ్యక్షుడు కైలాష్ హాజరై బీఎల్ఏ లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి బూత్లో అర్హులైన కొత్త ఓటర్ల పేర్లను చేర్చడం, తప్పులను సవరించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలను తొలగించడం వంటి బాధ్యతలను ఏజెంట్లు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి బూత్లో పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయాలని, కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారంలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పార్టీ నాయకులు అమర్నాథ్ గౌడ్, జామా అనిల్, బ్రహ్మాజీ, కిషోర్ యాదవ్, పర్వేజ్ భాయ్, గండికోట కుమార్, రాజేందర్ యాదవ్, శిల్పా చారి, షకేల్, వహీద్, గుంటి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, సేవాదళ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల పోరాటానికి పూర్తి మద్దతు

- రామంతాపూర్ సమ్మె శిబిరాన్ని సందర్శించిన మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్
- కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరాలి
- ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- ఉద్యమానికి అండగా నిలుస్తామని హామీ



**ఉప్పల్, జూన్ 14 (జనం సాక్షి):** రామంతాపూర్ బాలకృష్ణనగర్లో గత నాలుగు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం భవన నిర్మాణ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సంఘీభావం ప్రకటించారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన కార్మికులతో సమావేశమై వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర కీలకమని అన్నారు. ఎండ, వానలను లెక్కచేయకుండా కష్టపడి పనిచేస్తూ సమాజ నిర్మాణంలో భాగస్వాములవుతున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యంతో పరిష్కరించాలని కోరారు. వారి జీవనోపాధి, సంక్షేమం, భద్రతకు సంబంధించిన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు.

తాను ఉప్పల్ శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత తాపీ మేస్త్రీల శిక్షణ కార్యక్రమాల ద్వారా వందలాది మంది కార్మికులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో కార్మిక గుర్తింపు కార్డులు, ఈ-శ్రమ్ కార్డులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడం ద్వారా అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వేతనాలకు మాత్రమే పరిమితం కాదని, వారి ఆరోగ్యం, ప్రమాద బీమా, పిల్లల విద్య, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి ఉద్యమానికి తాను అండగా ఉంటానని, న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు మద్దతు కొనసాగిస్తానని స్పష్టం చేశారు. మేస్త్రీ కార్మిక సంఘం అధ్యక్షుడు స్కేమ్ జగన్ మాట్లాడుతూ, సమ్మె శిబిరానికి వచ్చి మద్దతు ప్రకటించిన ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, బీజేపీ నాయకులు తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, మహేశ్వర్ రెడ్డి, ఇలిటం నర్సింహా రెడ్డి, పడిగం నాగేష్, నేరేడు రమేష్, పబ్బాల రామకృష్ణ తదితరులు పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలియజేశారు.



## మహిళల ఆర్థిక సామాజిక సాధికారత కోసం

# పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది

**ఎల్బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**హయత్ నగర్, జూన్ 14 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి ఆధ్వర్యంలో సాగర్ రింగ్ రోడ్డు లోని ప్రైవేట్ హాల్ లో నిర్వహించిన మహిళల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలే సమాజానికి వెన్నెముక అని, వారి అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, పార్టీ బలోపేతానికి మహిళా నాయకురాళ్లు మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మహిళలు ముందుండి పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

ఈ సమావేశంలో మహిళల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ఎల్బీనగర్ నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని సుధీర్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం మాజీ కార్పొరేటర్ పద్మనాయక్, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, డివిజన్ మహిళ అధ్యక్షురాళ్లు నాగలక్ష్మి, లత, ఆదిలక్ష్మి, కొసనం ధనలక్ష్మి, అంజలి గౌడ్, శైలజ, శిల్పారెడ్డి, విజయగౌడ్, నియోజకవర్గ మహిళా నాయకురాలు రమాదేవి, కల్పన, శోభా, పావని, దేవి, ఉమా దేవి, విజయ లక్ష్మి, మేరీ, ప్రభావతి, ఉద్యమకారులు కళపూర్ణ, వరలక్ష్మి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



## నిషేధిత డ్రగ్స్ గుట్కా నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

### ఇన్‌స్పెక్టర్ కె.నరేందర్ రెడ్డి

**శంషాబాద్,జూన్14(జనంసాక్షి) :** "నిషేధిత డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించి అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి" అని శంషాబాద్ ఫ్యూచర్ సిటీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శంషాబాద్ పోలీసులు, ఈగిల్ నార్కోటిక్ డ్రగ్స్ బృందం సంయుక్తంగా పాలమాకుల, పెద్ద షాపూర్, ముచ్చింతల గ్రామాల పరిధిలోని కిరాణా దుకాణాల్లో గంజా, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, మత్తు పదార్థాల విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమాకుల గ్రామంలోని ప్రవీణ్ కుమార్, రోహిత్ కుమార్ నిర్వహిస్తున్న కిరాణా దుకాణాల్లో నిషేధిత గుట్కా, పొగాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి తనిఖీలు నిరంతరం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా భజన కీర్తనల గ్రంథావిష్కరణ




**రాజేంద్రనగర్,జూన్14(జనంసాక్షి) :** నంది పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత మన్నె మహాత్మరావు రచించిన "మన్నె శ్రీ భజన కీర్తనలు పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం కిస్మత్‌పూర్ హనుమాన్ దేవాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించి, భక్తి సాహిత్యం సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ గ్రంథాన్ని డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావడానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. పుస్తక ప్రచురణకర్త నీరుడు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, భజన సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ గ్రంథాన్ని ప్రచురించామని తెలిపారు. తన తండ్రి స్వర్గీయ నీరుడు విఠలయ్య స్మారకార్థంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భజన బృందాల సభ్యులు, సాహితీవేత్తలు, సామాజిక ప్రముఖులు, భక్తులు పాల్గొని రచయితను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వై. శ్రీధర్, తోకల శ్రీనివాస్ రెడ్డి, డా. అమరేందర్, వేముల రామకృష్ణ, బలరాజ్ యాదవ్, పుస్తకాల నర్సింగ్ రావు, కన్న నర్సింహ రెడ్డి, సతీష్ కుమార్, సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు అర్జున్ గౌడ్, మాధవ రెడ్డి, శ్రీరాములు, ఎమ్మార్వో కృష్ణ, కిస్మత్ పూర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం ముదిరాజ్, నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఎల్. సంజీవ రెడ్డి, స్థానిక మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు మహాలింగం, దామోదర్ రెడ్డి, పవన్ సాయి, కిరణ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## మేస్త్రీ పనికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

### శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు

**శంషాబాద్, జూన్14 (జనంసాక్షి) :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటనపై కేసు నమోదైంది. శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి ప్రకారం కవ్వగూడ గ్రామానికి చెందిన తన్నేర్ లక్ష్మి ఫిర్యాదు మేరకు, ఆమె భర్త తన్నేర్ మాధవ్ (40) ఈ నెల 11న ఉదయం మేస్త్రీ పనికి వెళ్తున్నానని చెప్పి బైక్‌పై ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలి

### బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు చిరంజీవులు



**ముషీరాబాద్, జూన్ 14 (జనం సాక్షి):** తెలంగాణ ఉద్యమం స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు చిరంజీవులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ లోని బాగ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బెనర్జీ అధ్యక్షతన బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం విస్తృత స్థాయి రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, వనరులపై నియంత్రణ, బడ్జెట్ లో వాటా,రాజకీయ అధికారం సాధించడమే లక్ష్యంగా "హిస్సా - ఇజ్జత్ - హుకూమత్" నినాదంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక , సాంస్కృతిక అన్యాయాలను ఆయన వివరించారు. బీసీలు సంఘటిత శక్తిగా ఎదిగి రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉందని, రాజ్యాధికారం లేకుండా ఏ సమాజమైనా తన అస్తిత్వాన్ని, అభివృద్ధిని కాపాడుకోలేదని అన్నారు. సమావేశంలో బీసీ ఉద్యమ విస్తరణ, సంస్థాగత బలోపేతం, సభ్యత్వ నమోదు, భావజాల ప్రచారం, శిక్షణా కార్యక్రమాలు, రాబోయే కాలంలో చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రొఫెసర్ విజయ్ బాబు, ప్రొఫెసర్ సాయిలు, ప్రొఫెసర్ శ్రీనివాసులు, ప్రొఫెసర్ ప్రసాద్ గౌడ్, ప్రొఫెసర్ వీరస్వామి తదితరులు బీసీ ఉద్యమ దిశ, దశ, భవిష్యత్ కార్యాచరణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర వైస్ చైర్మన్ గా ప్రో. బెనర్జీ ని, పొలిటికల్ అడ్వైజర్ గా ప్రో. విజయ్ బాబు ను నియమించారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్లుగా చెన్న శ్రీకాంత్, డాక్టర్ అవ్వారు వేణు, యర్ర మాదా వెంకన్న, లింగేష్ యాదవ్‌లను నుంచి వారికి నియామక పత్రాలు అందజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 18 ఏళ్ల తర్వాత కలుసుకున్న వైనం

**బొంరాస్‌పేట, జూన్ 14 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007 -08 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం అందరూ ఒకే చోట కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.నాడు చదువు చెప్పిన గురువులు నర్సింలు,వెంకటయ్య, వెంకట్ రాములు, అరుణ జ్యోతి, సిద్ధి రాములు, రాధాకృష్ణ, వేణుగోపాల్, రత్నాకర్ లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. 18 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాల సమయంలో సాగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహితులలో ఎవ్వరికీ ఆపద వచ్చిన ఒకరికి ఒకరం తోడుగా ఉండాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రకాష్,రమేష్,నరేష్, శంకరమ్మ, విజయలక్ష్మి, భాగ్యమ్మ, యాదయ్య, లక్ష్మీ, కవిత, ఎల్లమ్మ, వసీం, తదితరులు ఉన్నారు.






## తెలంగాణ రాష్ట్ర యువజన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### జాజాల రుద్రకుమార్

**రాజేంద్రనగర్,జూన్14(జనంసాక్షి) :**

సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16, 17 తేదీల్లో కొత్తపేట బీజేఆర్ భవన్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర యువజన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జాజాల రుద్రకుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అప్పా చౌరస్తా వద్ద మండల నాయకుడు అనిల్ అధ్యక్షతన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రుద్రకుమార్ మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, వైద్యం, ఉపాధి సమస్యల పరిష్కారానికి యువజన సమ్మేళనం వేదికగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాజ్యసభ సభ్యుడు ఎ.ఎ. రహీమ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో యువ నాయకులు అనిల్, సునీల్, రాజు, పెద్ద వెంకటయ్య, చారి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత చేగువేరాను ఆదర్శంగా తీసుకోవాలి

### ఘనంగా చేగువేరా 98వ జయంతి ఉత్సవాలు




**ముషీరాబాద్, జూన్ 14 (జనం సాక్షి):** నేటి యువత చేగువేరా ను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, చేగువేరా స్ఫూర్తితో యువత పోరడాలనీ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావీద్ సూచించారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో డివైఎఫ్ఐ ఆద్వర్యంలో చేగువేరా 98వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ, వైద్య విద్యలో పట్టా తీసుకొని ప్రజలు, నిరుద్యోగులు, కార్మిక వర్గం దోపిడికి గురవుతున్నారని వారికి సమస్యలే ద్యేయంగా పనిచేస్తూ ప్రపంచంలో ఎక్కడ ఏ అన్యాయం జరిగినా స్పందించడానికి సిద్ధంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశంలో యువత పెద్ద ఎత్తున ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉన్నారని, విరందరినీ డివైఎఫ్ఐ సంగటితం చేస్తుందరన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ కార్యదర్శి వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాజయ్య, దేవేందర్, ప్రవీణ్,చెన్నయ్య, గోవింద్,ప్రతాప్, శివ, రాము తదితరులు పాల్గొన్నారు.

# కనెక్టెడ్ సమ్మర్ కప్‌లో సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ






**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్‌లోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌కు చెందిన ప్రిన్స్ అకాడమీ విద్యార్థులు కనెక్టెడ్ సమ్మర్ కప్ టోర్నమెంట్‌లో విశేష ప్రతిభ కనబరిచారు.అత్యుత్తమ విజయాలతో అకాడమీకి గర్వకారణంగా నిలిచారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. అండర్-15 విభాగంలో రేశ్వంత్ తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుని, టోర్నమెంట్‌లో ఉత్తమ బౌలర్ అవార్డును సొంతం చేసుకున్నాడు.అండర్-12 విభాగంలో యజుష్ బాబు కొండ తన నైపుణ్యం, స్థిరమైన క్రీడాస్ఫూర్తితో మెప్పించి, ఉత్తమ బౌలర్ అవార్డును అందుకున్నాడు.విద్యార్థుల సాధించిన ఈ విజయం పాఠశాల ప్రతిష్ఠను మరింతగా పెంచాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# భారీ వర్షానికి దెబ్బతిన్న వంతెన



### తక్షణ చర్యలు చేపట్టిన సర్పంచ్ తిప్పని మాధవిరామ్ రెడ్డి



**చేవెళ్ల, జూన్ 14 (జనంసాక్షి)** గ్రామ ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటాం అని రేగడి ఘనాపూర్ గ్రామ సర్పంచ్ తిప్పని మాధవిరామ్ రెడ్డి తెలిపారు. చేవెళ్ల మండల పరిధిలోని రేగడి ఘనాపూర్ గ్రామంలో శనివారం కురిసిన భారీ వర్షాలకు ఘనాపూర్ - చన్వెల్లి వడ్డెరబస్తీ మార్గంలోని వంతెన దెబ్బతింది. దీంతో విషయం తెలుసుకున్న ఆమె ఆదివారం వెంటనే స్పందించి దెబ్బతిన్న వంతెనను పునర్నిర్మించే పనులు చేపట్టించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అత్యవసర పరిస్థితుల్లో వేగంగా చర్యలు తీసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. వంతెన పునర్నిర్మాణంతో స్థానికుల రాకపోకలకు మార్గం సుగమం కాగా, వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన సర్పంచ్ తిప్పని మాధవి రామ్ రెడ్డి చొరవను గ్రామస్తులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్‌టియు ప్రధాన లక్ష్యం

### ప్రభుత్వం వెంటనే పిఆర్సి డిఏలు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**శంకర్ పల్లి, జూన్ 14 (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా పి ఆర్‌టియు పనిచేస్తుందని పంచాయతీరాజ్ మాసపత్రిక ప్రధాన సంపాదకులు జగన్మోహన్ గుప్తా,పి ఆర్‌టియు జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి తెలిపారు.ఇటీవల అనారోగ్యకారణంగా మరణించిన హిందీ(పండిత్) అశోక్ ను పరామర్శించి పిఆర్‌టియు సంక్షేమ సంఘం నుండి లక్ష రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా పి ఆర్ టియుటిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే పిఆర్‌సిని వెంటనే ప్రకటించి పెండింగ్ డిఏలను విడుదల చేయాలని ఉద్యోగస్తుల హెల్త్ కార్డ్స్ పై స్పష్టమైన విధి విధానాలు విడుదల చేసి త్వరలో అమల్లోకి తీసుకురావాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, అధ్యక్షులు రాఘవేందర్, శంకర్పల్లి మండల అధ్యక్షులు మాణిక్యం,ప్రధాన కార్యదర్శి బాలరాజు, గౌరవ అధ్యక్షులు రాములు రాష్ట్ర అధ్యక్షులు రాములు, ఆనందం, మర్పల్లి మండల శాఖ అధ్యక్షులు ప్రేమ్ కుమార్,మండల బాధ్యులు హరికృష్ణ, అంజి రెడ్డి,శ్రీధర్ రెడ్డి మల్లేశం,యాదయ్య, సరిత,జగదాంబ,అశోక్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందపూర్‌లో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

### కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు



**మోమిన్‌పేట, ((జనం సాక్షి) :** మోమిన్ పేట మండలంలోని గోవిందా పూర్ గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ అసెంబ్లీ బీజేపీ కోఆర్డినేటర్ వడ్ల నందు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంబేద్కర్ ప్రజా సంఘం అధ్యక్షుడు కట్టెల మల్లేశం గోవిందపూర్ గ్రామ సర్పంచ్ కృష్ణవేణి గోవింద్, బీజేపీ మోమిన్ పేట మండల అధ్యక్షులు ఆశి రెడ్డి, మల్ రెడ్డిగూడెం సర్పంచ్ కుమారుడు విక్రమ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరగగా, గ్రామ ప్రజలు డా. అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

### ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు వెంకటేష్



**దోమ, జూన్ 14 (జనంసాక్షి) :** ఖమ్మం ఘటనలో నిందితునికి కఠిన శిక్ష విధించాలి ఖమ్మంలో మైనర్ బాలికపై లైకింగ దాడికి ప్రయత్నించిన నిందితుడు మహమ్మద్ గౌస్ ను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని దోమ మండల ఇంచార్జ్ ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ మాదిగ ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం రోజున మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న లైకింగా వేధింపులు దాడులు సమాజానికి మచ్చగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు మైనర్ బాలికపై జరిగిన ఈ ఘటన అత్యంత దారుణమైందని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అని విధాలుగా అండగా నిలువాలని వారికి న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు . నిందితుడు పై వెంటనే పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి వేగవంతమైన దర్యాప్తు నిర్వహించాలని కేసును పోస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వానికి మరియు పోలీస్ అధికారులను కోరారు.



# చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ

### ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి

**తలకొండపల్లి జూన్14 (జనంసాక్షి):** ఎండ వానలకు ఇబ్బంది పడుతున్న చిరు వ్యాపారులకు చేయూతనివ్వాలనే లక్ష్యంతో రెయిన్ గొడుగులను పంపిణీ చేసినట్లు ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తలకొండపల్లి,ఆమనగల్,కడ్తాల్ మండల కేంద్రాలలో పండ్లు,పూలు,కూరగాయలు అమ్మే చిరు వ్యాపారస్తులకు ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెయిన్ గొడుగులను ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిరు వ్యాపారమే జీవనాధారంగా కుటుంబాలను పోషించుకుంటు జీవనం గడుపుతున్న చిరు వ్యాపారస్తులకు రెయిన్ గొడుగులను అందించడం సంతృప్తినిచ్చిందన్నారు.మా ఫౌండేషన్ ద్వారా స్వయం ఉపాధికి మరియు చిరు వ్యాపారులకు చేయూతనిస్తూ,ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.గొడుగులు అందుకున్న లాభ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేసి ఫౌండేషన్ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ బండి రఘుపతి,సభ్యులు వంకరి శ్రీరామ్,వసుపుల రమేష్,మల్లేష్,ఇంజమూరి యాదగిరి,శివ,గణేష్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాస శివరాత్రి పూజలు

**శామీర్‌పేట, జూన్ 14 (జనంసాక్షి)**

ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేట కు చెందిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి భజన మండలి సభ్యులు అలాగే తూంకుంట కు చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అలాగే ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలోని శివాలయాలలో మాసశివరాత్రి పూజలను నిర్వహించారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**పీసరి మహిపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి**

**శామీర్‌పేట్, జూన్ 14(జనంసాక్షి) :** పోతాయిపల్లి గ్రామంలోని కాలనీ వాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి కొత్త కాలనీతో పాటు గ్రామంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి, పారిశుద్ధ్యం , లేక్ క్లీనింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను స్థానిక ప్రజల నుండి తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు . ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు త్వరితగతిన అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, మురళి గౌడ్, నర్సింహా రెడ్డి, బల్వంత్ రెడ్డి, దర్శన్ గౌడ్, రాము గౌడ్ , ప్రవీణ్ గౌడ్ తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆర్టీసీ గోపు శ్రీనివాస్, అరుణ్ నాయక్, శ్రీకాంత్, అజయ్ విజయ్ భాస్కర్, రాజేష్ యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డుల పంపిణీ



**శంషాబాద్,జూన్14(జనంసాక్షి) :** శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నర్రగిరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని, కార్మికులకు రూ.5కే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా గుర్తింపు కార్డులు పొందని కార్మికులు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిలకరాజు తదితరులు పాల్గొన్నారు.

## బడి గంట మోగేది నేడే..



**అంబర్‌పేట్ జూన్ 14 (జనంసాక్షి) :** మొత్తం 52 రోజుల సుదీర్ఘ వేసవి సెలవుల విరామం ఆటపాటలతో హాయిగా గడిపిన తిరిగి బడివైపు బాట పట్టారు. నిన్నటి వరకు పుస్తకాల మోత వాహనాల కూత లేకుండా నిశ్శబ్దంగా ఉన్న చదువులమ్మ గుడి ప్రాంగణాలు మళ్లీ విద్యార్థుల కోలాహలం తో కలకల లాడనున్నది. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి,విద్యార్థిని రూపు రేఖలు మారనున్నాయి. సరికొత్త యూనిఫామ్ ను ఇవ్వనున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బాలురకు లైట్ బ్లూ షర్ట్, నేవీ బ్లూ ప్యాంటు, బాలికలకు లైట్ బ్లూ టాప్ నేవీ బ్లూ బాటమ్ తో పాటు నేవీ బ్లూ రంగు వేస్ట్ కోట్ ఇవ్వనున్నారు. గతంలో ఇచ్చిన యూనిఫామ్లకు రంగు వెలవడం నాణ్యత లేకపోవడం దృష్టిలో ఉంచుకొని,ఈ సంవత్సరం నాణ్యమైన బట్టను ఎంపిక చేశారు. పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తారు. ఈ సంవత్సరము నుండి అల్పాహార పథకం అమలు చేయనున్నారు. శుభ్రత, త్రాగునీటి సౌకర్యం, మధ్యాహ్న భోజనం పై పర్యవేక్షణ ఉంటుంది. సరికొత్త హంగులతో విద్యార్థులకు స్వాగతం పలుకుతుంది.

# ఆటల్లో గెలుపు ఓటములు సహజం : సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్



**కేశంపేట, జూన్ 14 (జనం సాక్షి ) :** ఆటల్లో గెలుపు ఓటములు సహజమని సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ అన్నారు. మండల పరిధిలోని భోదునం పల్లి గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఓపెన్ అండర్ 18 క్రికెట్ టోర్నమెంటును నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో భోదునం పల్లి టీమ్, వెంకటాపూర్ టీం క్రికెట్ ఆడారు. వెంకటాపూర్ తండా టీం ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందింది. గెలుపొందిన వెంకటాపూర్ టీంకు మొదటి బహుమతిగా 7116 రూపాయల నగదును గ్రామ ఉపసర్పంచ్ బండ హరీశ్వర్ రెడ్డి అందించారు. రెండవ బహుమతి గా 3116 రూపాయల నగదును భోదునం పల్లి టీం కు సర్పంచ్ నాగేశ్వర్ అందజేశారు. వార్డు సభ్యులు ఎదిరే బీరప్ప, పిప్పళ్ళ నరేందర్ క్రీడాకారులకు ట్రోఫీలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగేశ్వర్ మాట్లాడుతూ.. యువత చదువుతోపాటు తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ చూపిస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సర్పంచ్ నాగేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మిడి శ్రీను, కుమ్మరి నరసింహ, మెల్ గిరి యాదగిరి, వెంకటాపురం నరసింహ, ఎదిరే వెంకటేష్, బాయి గడ్డ యాదగిరి పాల్గొన్నారు.

## ఆసుపత్రి సిబ్బందిపై దాడి చేసిన పేషంట్ బంధువులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మేడిపల్లి పోలీసులకు కాకతీయ ఆసుపత్రి యాజమాన్యం ఫిర్యాదు**

**బోడుప్పల్-జనంసాక్షి :** పేషెంట్ కు సరియైన వైద్య సేవలందించినా తమ ఆసుపత్రి సిబ్బందిపై అకారణంగా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడిపల్లి లోని కాకతీయ ఆసుపత్రి యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నెల 3 తేదీన వెంకట రెడ్డి అనే పేషంట్ న్యూరోకు సంబంధించిన సమస్యలతో తమ ఆసుపత్రిలో చేరారని, ఆతర్వాత ఊపిరితిత్తులు, గుండె రక్తం ఇన్ఫెక్షన్ ఇతర బాధలతో వెంటిలేటర్పై పొందారని ఆసుపత్రి డాక్టర్ కె. సంతోష్ కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. పేషంట్ బంధువులు ట్రీట్మెంట్కు సహకరించలేకపోవడం, మందులు సమయానికి అందించని కారణంగా పేషంట్ వెంకట రెడ్డి 13 తేదీ ఉదయం మృతి చెందారన్నారు. పేషంట్ అడ్మిట్ అయినప్పటి నుంచి ఆసుపత్రికి చెల్లించాల్సిన ఫీజులను సక్రమంగా చెల్లించకుండా నిర్లక్ష్యం వహించారని ఆయన వివరించారు. పేషంట్ బంధువులు అవసరమైన మందులు తెచ్చుకోకపోయినా తామే పేషంట్కు కావాల్సిన మందులను అందించామని వెల్లడించారు. పేషంట్ చనిపోయిన తర్వాత ఆసుపత్రికి చెల్లించాల్సిన ఫీజులను కట్టలేక ఏదోవిధంగా పేషంట్ను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఆసుపత్రి సిబ్బందితో గొడవకు దిగారని డాక్టర్ సంతోష్ కుమార్ ఫిర్యాదులో వివరించారు. తమతో పేషంట్ బంధువులు డాక్టర్ సంతోష్ కుమార్ పైకి కేస్ షీట్ను విసిరివేశారన్నారు. అంతేకాకుండా తమ బంధువులైన రాజిరెడ్డి, హీరారెడ్డి. విజయ్ రెడ్డిలు పది మంది వ్యక్తుల సహకారంతో పెద్ద గొడవను సృష్టించి ఐసియు డోర్ను పగలగొట్టి అక్కడ ఉన్న ఆసుపత్రి సిబ్బందిపై దాడి చేసి వెంకట రెడ్డి మృతదేహాన్ని బలవంతంగా తీసుకెళ్లారని డాక్టర్ సంతోష్ కుమార్ పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అడ్డువచ్చిన వారిని చంపుతామని బెదిరించి అంబులెన్స్ మృతదేహాన్ని తీసుకెళ్లారని పోలీసులకు ఫిర్యాది వెల్లడించారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపి నిందుతులపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ సంతోష్ కుమార్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు.



## పోచమ్మ గుడి నిర్మాణానికి భారీ విరాళం

**లక్ష రూపాయల విరాళాన్ని అందజేసిన సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి**

**కేశంపేట, జూన్ 14 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో పోచమ్మ గుడి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి భారీ విరాళాన్ని అందజేశారు. బీస కరుణాకర్ రెడ్డి తన తండ్రి కీర్తిశేషులు బీస కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఒక లక్ష రూపాయల విరాళాన్ని తమ కుమారుడు బీసా హాని తేజ రెడ్డి చేతుల మీదుగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని సర్పంచ్ అన్నారు. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారాన్ని అందించిన సర్పంచ్ కవిత కరుణాకర్ రెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య, మాజీ ఉపసర్పంచ్ లు నరసింహారెడ్డి, పోగుల నర్సింలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వార్డు సభ్యులు గుత్తి చంద్రయ్య, పోగుల నర్సింలు, నాగిళ్ల ప్రేమ లతా యాదయ్య, నాయకులు గుత్తి శేఖర్, నిరంజన్ కందన కృష్ణ, భిక్షపతి , రాజారాం, పబ్బతి మల్లయ్య, నర్సింలు, రాములు, ధర్మయ్య, చెన్నయ్య, గణేష్, మల్లయ్య, నారాయణ, జంగయ్య పాల్గొన్నారు.



## వర్ష సమృద్ధి కోసం జ్యేష్ఠ అమావాస్య నాడు వేణునాదం

**మొయినాబాద్, జూన్ 14, జనంసాక్షి:** సమాజ శ్రేయస్సు, ప్రకృతి సమతుల్యత మరియు సకాలంలో వర్షాలు కురవాలని ప్రార్థిస్తూ చారిత్రాత్మకమైన చిలుకూరు బాలాజీ దేవాలయంలో "వేణునాదం" అనే దివ్య వేణుగాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ ప్రత్యేక సంగీత ప్రార్థన జ్యేష్ఠ అమావాస్య మరియు రోహిణి నక్షత్రం కలిసిన పుణ్యదినమైన ఆదివారం నాడు జరిపారు. సనాతన సంప్రదాయంలో ఈ యోగం వ్యవసాయ సౌభాగ్యం, ప్రకృతి అనుగ్రహం మరియు సమృద్ధి వర్షాలకు సంకేతంగా భావించబడుతుంది. ఈ కార్యక్రమంలో అనంత కృష్ణ తన మధురమైన వేణుగానంతో భక్తులను పరవశింపజేశారు. ఆయనకు వెంకట నాగ సాయి శర్మ మృదంగంపై, పవన్ సింగ్ వయోలిన్‌పై సహకరించి కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక సంగీత యజ్ఞంగా మలిచారు. ఈ కార్యక్రమం పూర్తిగా నిష్కామ ప్రార్థన రూపంలో, ఎలాంటి వాణిజ్య అంశాలు, ప్రవేశ రుసుములు లేదా ప్రచార ఉద్దేశాలు లేకుండా నిర్వహించబడింది. రైతాంగానికి అనుకూలమైన వర్షాలు కురవాలని, భూగర్భ జలాలు పునరుద్ధరించబడాలని, ఎండల తీవ్రత తగ్గి ప్రజలకు ఉపశమనం కలగాలని సామూహికంగా ప్రార్థనలు సమర్పించబడ్డాయి. సనాతన ధర్మంలో సంగీతాన్ని దైవారాధనకు శ్రేష్ఠ సాధనంగా భావిస్తారు.

# రక్త సంబంధీకుడు డాక్టర్ సంపత్ కుమార్

**166 సార్లు రక్తదానం చేసిన మానవతావాది**



**తాండూరు, జూన్ 14 (జనంసాక్షి) :** ప్రాణాపాయంలో ఉన్నవారికి ఆయన ప్రాణదాత అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావలసిన వారికి రక్తదాతగా పేరు పొందాడు బాలాజీ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్. 50 ఎల్ల వయసులో సైతం రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. గత 30 ఏళు ్లగా ఓ నెగటివ్ గ్రూప్ రక్తం అవసరం ఉందని ఎవరైనా ఫోన్ చేసినా తమ వద్దకు వచ్చిన రెక్కలు కట్టుకొని మరి అక్కడ వాలి రక్తదానం చేయడమే ఆయనకు తెలిసింది. ఇప్పటివరకు 166 సార్లు రక్తదానం చేసి పలువురికి ప్రాణదాతగా నిలిచాడు. తన ఒంట్లో సత్తువ ఉన్నంతకాలం అవసరమైన వారికి రక్తాన్ని దానం చేస్తూనే ఉంటానని తెలిపారు. పలు స్వచ్ఛంద సంస్థలు కుల సంఘాలు సేవా సంస్థలు ఘనంగా సత్కరించి సేవ మూర్తిగా ఆయనకు బిరుదునిచ్చారు. ఎంతోమందికి గుండె శస్త్ర చికిత్స మరియు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి తన రక్తాన్ని దానం చేసి ఎందరో ప్రముఖులతో ప్రశంసలు అందుకున్నారు. రక్తదానాన్ని ప్రోత్సహిద్దాం. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదాల్లో తీవ్ర గాయాల పాలైన వారికి మనం చేసే రక్త దానం వారి ప్రాణాలను కాపాడుతుంది ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరుతున్నారు.ఏడాదిలో ఒక్కసారైనా రక్తదానం చేయండి ముగ్గురు ప్రాణాలను కాపాడిన వారవుతారు. రక్తదానంపై చాలామందిలో అపోహాలు ఉన్నాయని అది వాస్తవం కాదని కరాకండిగా తెలిపారు. ఇప్పటివరకు 166 సార్లు రక్తదానం చేశానని అందుకే రక్తదానం చేసేలా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలని కోరారు. ప్రజలందరికీ ప్రపంచ రక్త దాన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి వినతి**

**హయత్ నగర్, జూన్ 14 (జనంసాక్షి) :** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీ జీమెట్ నుండి ఆర్టీసీ కాలనీ హనుమాన్ టెంపుల్ వరకు, హనుమాన్ టెంపుల్ నుండి జంగిర్‌నగర్ కాలనీ మసీదు వరకు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాలుగు నెలలు గడిచినా ప్రారంభం కాకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వనస్థలిపురం డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీ పెద్దలతో కలిసి గౌరవ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జీహెచ్‌ఎంసీ కమిషనర్ స్వామి కి ఫోన్ చేసి, మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కి స్థానిక ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ అధ్యక్షులు ముకుందరాజు, కాలనీ సభ్యులు కె.



ప్రభాకర్ రెడ్డి, పద్మావతి కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, పద్మావతి కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ లింగం నరసింహులు, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# జూన్ 16 యువ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**సిపిఎం ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ పిలుపు**

**హయత్ నగర్, జూన్ 14 (జనం సాక్షి) :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జూన్ 16న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర యువ సమ్మేళనాన్ని యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా హస్తినాపురం అంబేద్కర్ విగ్రహం వద్ద సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కొత్తపేట బాబు జగ్జీవన్ రావ్ హాల్లో జరగనున్న ఈ యువ సమ్మేళన సభకు యువత అధిక సంఖ్యలో హాజరుకావాలని నాయకులు కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు చదువుకున్న నిరుద్యోగ యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, కానీ గత 12 సంవత్సరాల్లో ఆ హామీలు అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యువత సమస్యలపై సరైన దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. ఉద్యోగాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, కొందరు మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. యువత సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ యువ సమ్మేళనానికి యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్టేపాకు రామస్వామి, భూష రాజు కాశయ్య, రాధమ్మ, దుర్గారావు, పురుషోత్తం చారి, ఆడెపు ఆదాము, తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కార్యకర్తలు భాగస్వాములు కావాలి: శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్, జూన్ 14(జనంసాక్షి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు బీ ఆర్ యస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ లద్దు నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అల్వాల్‌లోని మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి నివాసంలో ఓటర్ల నమోదు, తప్పుల సవరణపై కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ సవరణ కార్యక్రమం సాగుతోందని, కొత్త ఓట్ల నమోదుతో పాటు మార్పులు చేర్పుల విషయంలో కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని కోరారు.

**19న కేటీఆర్ సమావేశం.. విజయవంతం చేయాలి**

ఓటర్ల జాబితా సవరణ అంశంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు ఈనెల 19వ తేదీన బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విచ్చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశానికి టెంపుల్ అల్వాల్ డివిజన్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్**

**రాజేంద్రనగర్, జూన్14(జనంసాక్షి)**

కాటేదాన్ డివిజన్ సాయిబాబా నగర్‌లో నెలకొన్న డ్రైనేజీ, మురుగునీరు, వీధి దీపాలు, ఓపెన్ నాలాల సమస్యలను అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని బీఆర్‌ఎస్ నాయకులు ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం వారు పలు కాలనీల్లో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో మాట్లాడుతూ శనివారం కురిసిన సాధారణ వర్షానికే కాలనీలో సమస్యలు మరింత జటిలంగా మారాయని, పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికారులు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టడం లేదని స్థానిక కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, ఏళ్లుగా డ్రైనేజీ సమస్యలు, రోడ్లపై మురుగునీరు, వీధి దీపాలు పనిచేయకపోవడం, ఓపెన్ నాలాల్లో మట్టి పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖబర్దార్ నాగేందర్ గౌడ్

**ఎమ్మెల్యే కాలే యాదయ్య పై విమర్శలు ఎందుకు..?**

**మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మాలిష్ బలవంత్ రెడ్డి**



**నవాబుపేట్ జూన్ 14 ( జనం సాక్షి) :** మీరు మీ కుటుంబ సభ్యులు గతంలో నవాబుపేట మండలంలో ఎంపీపీగా పనిచేశారు, మీరు జిల్లా గ్రంధాల చైర్మన్, రాష్ట్ర ప్రణాళిక చైర్మన్గా బాధ్యతలు నిర్వహించి నవాబుపేట్ మండలానికి చేసిన ఘనత ఏమిటో నవాబుపేట్ మండల కేంద్రంలోకి చూపించాలని ఆదివారం నవపేట్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతాసింగ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మాలిష్ బలవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఖబర్దార్ నాగేందర్ గౌడ్ ఎమ్మెల్యే కాలే యాదయ్యను విమర్శించే దమ్ము ధైర్యం ఉందా జాగ్రత్తనీవు గతంలో 25 సంవత్సరాలు అధికారంలో ఉండి మండలానికి చేసిన పనులేంటో ప్రజలకు చూపించాలని నవాబ్పేట్ మండల పరిధిలోని అత్తాపూర్ నీ సొంత గ్రామనికి పోవడానికి రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురైన ప్రజలు అ సమస్యలు తీర్చిన ఘనత ఎమ్మెల్యే కాలే యాదయ్యదే అని తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా పనిచేస్తూ నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేసి గ్రామాలను ఆదర్శంగా తీసిన ఘనత ఎమ్మెల్యే అని చైర్మన్ అన్నారు. గత రెండవ తేదీన మండల పరిధిలోని మూలమడ గ్రామంలో జరిగిన సంఘటనపై దళితులపై దండయాత్ర చేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన సర్పంచ్ భర్త నరేందర్ రెడ్డి మామ సుభాన్ రెడ్డి దళితులు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. దళితులు అయినటువంటి జిన్నారం విజయలక్ష్మి భర్త యాదయ్య బరిలో ఉండగా వాటర్ మ్యాన్.క్రిష్టయ్య రోజు వారిగా నీళ్లు వదలడానికి వెళ్లారు దళితులు మా వాడకు మంచినీళ్లు రావడం లేదు ఎందుకు మాకు నీళ్లు కావాలి నీళ్లు వదులు అని కిష్టయ్యను కోరినారు వెంటనే కిష్టయ్య మా పటేల్ మీకు నీళ్లు ఇవ్వదు అని అన్నారు. వెంటనే దళితులు కిష్టయ్య పై దాడి చేయగా కిష్టయ్య సుభాన్ రెడ్డి ఇంటికి వెళ్లి లేని కానిపోని మాటలతో గొడవ జరగడానికి లేనిపోని మాటలు చెప్పినాడు వెంటనే సుభాన్ రెడ్డి ఇంటి నుండి వెళ్లి దళితులతో కొట్లాటకు మొదలు పెట్టినాడు అక్కడి నుండి గత వారం రోజులు దళితులపై రెడ్డిలు దౌర్జన్యానికి దిగుతున్నారు గ్రామంలోని ప్రతి ఒక్కరు క్రమతలకు అధికంగా జరిగిన సంఘటనలో ఉన్న ప్రతి ఇంటిని పరమర్శించి నారు. తప్పేంటి గ్రామంలోని పేద ప్రజలపై రెడ్డిలు దర్పనంతో తిట్టుతూ కొట్టుతూ ఇబ్బందులకు గురిచేసిన కారణంగా ఎమ్మెల్యే వెళ్లి వారిని నేను ఉన్నాను మీకు ఏమి కాదు మిమ్ములను ఎవరైనా తిట్టిన వెంటనే నాకు ఫోన్ చేస్తే నేను వారి పైన పై అధికారులు చెప్పి సమస్యను సాల్వ్ చేస్తానని హామీ ఇచ్చారు అంటూ వారికి ధైర్య న్ని అందించారువెంటనే వారిని కఠినంగా చర్య తీసుకోవాలని పోలీసు అధికారులకు జారీ చేశారు.

# తలారి హరికృష్ణది ముమ్మాటికీ హత్యే

- తక్షణమే దోషులను శిక్షించాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్
- 50 రోజులు గడుస్తున్న నిందితులను అరెస్ట్ చేయని పోలీసులు
- న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్న ప్రజాసంఘాల ఐక్యవేదిక



**తాండూరు జూన్ 14(జనంసాక్షి) :** కూలీ పనికి వెళ్లి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన తలారి హరికృష్ణది ముమ్మాటికీ హత్యేనని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని సీతా రాంపేట కమ్యూనిటీ హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక తాండూర్ డివిజన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కన్వీనర్. కే శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలి మల్కయ్య,చంద్రయ్య మాట్లాడుతూ బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన యువకుడు తలారి హరికృష్ణ ఏప్రిల్ 29న పని నిమిత్తం రుద్రారం గ్రామానికి వెళ్లాడు. అదే రోజు మధ్యాహ్నం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ విషయమై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎలాంటి ఆధారాలు సేకరించలేదని,ఇప్పటి వరకు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉందన్నారు. ఇకనైన న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని నాయకులు అన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా దౌల్తాబాద్, నవపేట్, పూడూరు మండలాల్లో ఉన్నారు దళితులపై దాడి చేసిన,కులం పేరుతో దూషించిన పోలీసులు మాత్రంపట్టించుకోకుండా ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో ఎస్ హెచ్ ఓ లు నిర్లక్ష్యం వహిస్తూ దళిత పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారు అని అన్నారు అదేవిధంగా పెద్దముల మండలం మంబపూర్ గ్రామానికి చెందిన యువకులు బైకులతో ఢీకొనగా నమోదు చేయక,అత్యాయత్నం కేసు నమోదు చేసి యువకుడు జీవితాన్ని నాశనం చేశారని, రాజకీయ నాయకుల అండదండలతో తప్పుడు కేసులు నమోదు చేసి పంపిన పెద్దముల్ ఎస్సై ని సస్పెండ్ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తాండూర్ డివిజన్లో జరిగిన జంట హత్యల కేసులో పోలీస్ కస్టడీలో ఉన్న కరిమాబీ పోలీసుల నిర్లక్ష్యం వల్లనే ఆత్మహత్యకు పాల్పడిందని, కరీమా మృతికి బాధ్యులైన వారిపై పూర్తి విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రౌండ్ టేబుల్ సమావేశం లో కో కన్వీనర్లు అబ్దుల్ వహాబ్,గుమ్మడి రత్నం,యు బుగ్గప్ప,ఎం బలరాం,ఎస్ రవి, ఆంజనేయులు,లక్ష్మి, సాయిలు, వెంకటయ్య, డి రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



### నాగులపల్లి లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేతుల మీదుగా

# ఐమాస్ట్ లైట్స్ ప్రారంభం

**ఫరూఖ్ నగర్ జనంసాక్షి :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి షాద్‌నగర్ నియోజకవర్గం ఫరుక్ నగర్ మండలంలోని నాగులపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మరియు గ్రామస్తుల కోరిక మెరకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఐమాస్ట్ లైట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై స్థానిక సర్పంచ్ మరియు గ్రామ ప్రజల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ చీకటి వేళల్లో గ్రామస్థులు,ముఖ్యంగా మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మరియు గ్రామంలో రక్షణ, భద్రతను పెంచేందుకు ఈ హైమాస్ట్ లైట్లు ఎంతో తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ని ప్రజలు,స్థానిక ప్రజాప్రతినిధులు అడిగిన వెంటనే స్పందిస్తూ..తన వంతు సహాయంగా తన సొంత నిధులతో నిరంతరం గ్రామాల ప్రగతికి,కనీస వసతుల కల్పనకు కృషి చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి,ఉపసర్పంచ్ కిరణ్ గౌడ్, ఈదులపల్లి సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్,మొత్కూలగూడ సర్పంచ్ లావణ్య రమేష్,మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్,నాగులపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య,రాసుమలగూడ గ్రామ కమిటీ అధ్యక్షులు నాగభూషణ్ నాగులపల్లి,రాసుమలగూడ బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు మరియు ఈదులపల్లి బీఆర్ఎస్ నాయకులు జయరాం గౌడ్,ముత్యాల నరసింహులు గౌడ్ పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు తైక్వాండో దోహదం



**తాండూరు జూన్ 14(జనంసాక్షి) :** బాలబాలికల స్వీయ ఆత్మరక్షణకు తై క్వాండో ఎంత గానో ఉపయో గపడుతుందని పటాన్ చెరువు సేయింట్ జోసెఫ్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ రెవెన్యూ ఫాదర్ పసల జోసఫ్ బాబు, 5వ డాన్ తైక్వాండో మాస్టర్ మనోహర్ అన్నారు. ఆదివారం పటాన్ చెరువు సేయింట్ జోసెఫ్స్ హై స్కూల్ లో ప్రిన్సిపల్ రెవెన్యూ ఫాదర్ పసల జోసఫ్ బాబు ఆధ్వర్యంలో మాస్టర్లు రాజు,సురేష్ తైక్వాండో క్రీడాకారు లకి కలర్ బెల్ట్, బ్లాక్ బెల్ట్, మేడల్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 5వ డాన్ తైక్వాం డోమాస్టర్ మనోహర్ హాజరైనారు. గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ క్రీడాకారులకు తైక్వాం డోలోమాస్టర్లు రాజు, సురేష్ మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ విభాగంలో కిక్స్, త్రోస్, లాక్స్, జూడో, ఫ్లైయింగ్ కిక్స్ శిక్షణ ప్రతి నిత్యం ఇస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు విద్యతోపాటు ఆత్మరక్షణ విద్య అత్యంత ప్రధానమ న్నారు. ఈ తైక్వాండో ద్వారా స్వీయరక్షణతో పాటు మానసిక ధృఢత్వం, శారీరక వికాసం, క్రమశిక్షణ, ఆత్మ స్థైర్యం పెంపొందు తాయన్నా రు. అంతకుముందు 5వ డాన్ తైక్వాండో మాస్టర్ మనోహర్ ని మాస్టర్లు రాజు, సురేష్ లు ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో బ్లాక్ బెల్ట్ క్రీడా కారులు యస్వంత్, విశృతి, విహాన్, పూర్ణిక, శిరీష, విహిక రెడ్డి, నీదీష్ రెడ్డి,వర్ధిత్, శేషా పవర్, రాథోడ్ నరేష్,తైక్వాండో క్రీడా కారులు, క్రీడాకారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే 'మందులు లేని' జీవితం



**అల్వాల్, జూన్ 14(జనంసాక్షి):** నిత్య జీవితంలో సరైన ఆహార నియమాలు పాటిస్తూ పోషకాహారాన్ని దినచర్యలో భాగం చేసుకుంటే మందులు లేని ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని న్యూట్రిషన్ క్లబ్ మేనేజర్ గిరి ప్రసాద్ అన్నారు. అల్వాల్ పరిధిలోని ఇందిరా నగర్ సామాజిక భవనంలో అల్వాల్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో వెల్నెస్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గిరి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు సమతుల్య ఆహారం, నిత్యం వ్యాయామం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో వెల్నెస్ సెంటర్ కోచ్ జ్యోతి యాదవ్‌తో పాటు లక్ష్మణరావు, నిమ్మ అశోక్ రెడ్డి, చంద్రశేఖర్, శివ, బబిత, లావణ్య, వీనస్ మేరీ, లక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## సోలిపూర్ లో భక్తిశ్రద్ధలతో బొడ్రాయి ఉత్సవాలు

### బొడ్రాయి పూజల్లో పాల్గొన్న కౌన్సిలర్ సింగపాగ శిరీష అనిల్ కుమార్



**ఫరూఖ్ నగర్ జనంసాక్షి :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సోలిపూర్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఉత్సవాల్లో కౌన్సిలర్ సింగపాక శిరీష అనిల్ కుమార్ పాల్గొని బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, గ్రామ అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బొడ్రాయి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో ఐకమత్యాన్ని పెంపొందించ డంతో పాటు ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రావు పంతులు, పూజారులు సునీల్ పంతులు, శివరాములు యాదవ్, పి. వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, సింగపాగ జంగయ్య, గడ్డం కృష్ణయ్య, కావలి కృష్ణయ్య, పిచ్చకుంట్ల శేఖర్, చీపిరి బాల్‌రాజ్, సతీష్, చీపిరి వెంకటేష్, యాదయ్య, బాబు నాయక్, చెన్నయ్య, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### శామీర్ పేట్ మండల విద్యాధికారి కమలాకర్



శామీర్ పేట్, జూన్ 14 (జనంసాక్షి) : శామీర్‌పేట్ మండల పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశా లల యాజమాన్యాలు తమ పాఠశాలలకు సంబంధించిన ప్రభుత్వ అనుమతులను వెంటనే పునరుద్ధరించుకోవాలని శామీర్‌పేట్ మండల విద్యాధికారి ఒక ప్రకటనలో ఆదేశించారు. తగిన ప్రభుత్వ అనుమతులు లేకుండా, పాఠశాలలు నిర్వహిస్తే వాటిని తక్షణమే సీజ్ చేయడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో విక్రయాలు జరపడం చట్టరీత్యా నేరమని,ప్రైవేట్ పాఠశాలల ప్రాంగణాల్లో యూని ఫారాలు, పుస్తకాలు మరియు నోట్‌బుక్స్ విక్ర యించడాన్ని తీవ్రంగా పరిగణిస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠ శాలల్లో చేర్పించే ముందే సదరు పాఠశాలకు ప్రభుత్వ అనుమతి ఉందో లేదో అడిగి తెలుసు కోవాలని సూచించారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి :**

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ కనీసం 20 శాతం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## చిన్నవయస్సులో ధీరజ్ అష్టావధానం చేయడం అభినందనీయం.

### ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు జూన్ 14(జనంసాక్షి) :** తాండూరు పట్టణం మల్ రెడ్డి పల్లికి చెందిన ధీరజ్ సాయి కొన్ని రోజుల క్రితం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో రవీంద్ర భారతి మరియు అవధాన కళాపీఠం హైటెక్ సిటీ పర్యవేక్షణలో 17ఏళ్ల వయస్సులోనే విజయవంతంగా "అష్టావధానం" పూర్తిచేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్న వయస్సులోనే ఈ ఘనత సాధించడం పట్ల ధీరజ్‌ను ప్రోత్సహించిన ధీరజ్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు, గోపాలకృష్ణ బగ్రే,రిటైర్డ్ ఎంపిడివో బసనప్ప,రిటైర్డ్ టీచర్ బిచ్చప్ప,మాజీ కౌన్సిలర్ వినోద్ జైన్, పాప లాల్,జయప్రకాష్ పర్థాని, పర్యాద రామకృష్ణ,కౌన్సిలర్లు జుంటిపల్లి వెంకటేష్, బాలకృష్ణ రెడ్డి,రాజు గౌడ్,పూజారి నర్సిములు,ముత్తయ్య ఆనందం పాల్గొన్నారు.